మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :320 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 20-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




# బీఆర్ఎస్‌లో కొత్త లొల్లి...

సాధారణంగా అధికార పార్టీలో పదవుల కోసం పోటీ ఉంటుంది. ఒక్కోసారి కుమ్ములాటలు కూడా జరుగుతుంటాయి. కానీ, ఇక్కడ ప్రతిపక్ష పార్టీలో కీలకమైన పదవి కోసం పోటీ ఏర్పడటం.. సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మూడింట్లో రెండు ఆల్రెడీ ఫిక్సయిపోగా%ొ% మిగిలిన ఒక్క పోస్టు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ ఏర్పడింది? ఇంతకీ ఏంటా పదవి? ఎందుకా సస్పెన్స్? తెలుసుకుందాం. తెలంగాణలో ఎన్నికల ఫలితాల తర్వాత ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్.. అసెంబ్లీలో తమ నాయకుడు ఎవరనే విషయాన్ని ఈజీగానే తేల్చేసింది. గులాబీదళానికి సభలో నాయకుడిగా, ప్రతిపక్షనేతగా కేసీఆరే ఉంటారని ప్రకటించింది. అయితే, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత ఎవరన్నదే ఇప్పటికీ తేలలేదు. అసలే, ప్రతిపక్ష పార్టీకి దక్కేది చాలా తక్కువ పదవులు. అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ రీడర్.. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్.. పదవులు ప్రతిపక్షానికి ఉంటాయి. శాసనమండలిలో కూడా ప్రతిపక్ష నేత, పార్టీ ఉపనేత పదవులు ఉంటాయి. అయితే, ఇప్పటికే అసెంబ్లీలో బీఆర్ఎస్ నాయకుడిగా కేసీఆర్ ఉన్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవిని.. కండువా మార్చిన అరికెపూడి గాంధీకి ఇచ్చేశారు. దీంతో, ఇప్పుడు మిగిలింది బీఆర్ఎస్ఎల్పీ ఉప నాయకుడి పదవి. అది ఎవరికి ఇస్తారనేదే.. అటు పార్టీవర్గాల్లోనూ, ఇటు రాజకీయవర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

అసెంబ్లీకి కేసీఆర్ ఎలాగూ రెగ్యులర్‌గా రావడం లేదు కాబట్టి.. ఆయనలేనప్పుడు ఆ బాధ్యతలను, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తీసుకోవచ్చు. అప్పుడు, బీఆర్ఎస్ తరపున అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎక్కువ సమయం కూడా దొరుకుతుంది. దీంతోపాటు ప్రోటోకాల్ కూడా.. బీఆర్ఎస్ఎల్పీ నాయకుడి తరహాలోనే ఉంటుంది. అంతేకాదు, రెండు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టులను నియమించుకునే అవకాశం కూడా ఉంటుంది. అందుకే, తమ పార్టీ తరపున ఇద్దరు డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమిస్తామంటూ.. గత బడ్జెట్ సమావేశాల్లోనే కేసీఆర్ చెప్పారు. దీంతో, ఆ పదవులు ఎవరికి దక్కొచ్చనే విషయంలో ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.

పార్టీలో నెంబర్ టుగా ఉన్న ఇద్దరు నేతల్లో ఒకరికి.. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టు దక్కుతుందనే చర్చ జరిగింది. మరో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టు.. కడియం శ్రీహరికి ఇస్తారనే ముచ్చట

2లో

# తెలంగాణ యువతకు

## జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు..



తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.జపాన్ పర్యటనలో బిజిబిజీగా ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. అక్కడి తెలుగు కమ్యూనిటీని కలుకున్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళికలు వివరించారు. ఎన్ఆర్ఐలు రాష్ట్ర అభివృద్ధిలో భాగం అయ్యేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. సొంత ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ సాధించాల్సినంత ప్రగతి ఇప్పటికే సాధించిందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. జపాన్ పర్యటనలో అక్కడి తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐటీ, ఫార్మాతో పాటు.. ఇప్పుడు పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. మచిలీపట్నం పోర్టుతో దీన్ని లింక్ చేసి.. ఆటోమొబైల్ ఇండస్ట్రీని విస్తరించుకుందామన్నారు. టోక్యో రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించామన్న సీఎం రేవంత్.. మూసీ నది ప్రక్షాళన చేద్దామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుపడుతుందన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్ల ప్రాజెక్టులు తెలంగాణ పురోగతికి కీలకమన్నారు. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలని ఆకాంక్షించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఎన్ఆర్ఐలు తోడ్పాటు అందిస్తే.. ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. సొంత ప్రాంత అభివృద్ధిలో భాగం కావాలని పిలుపు నిచ్చారు సీఎం రేవంత్.

టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్ తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం

2లో

# హైదరాబాద్‌లో మజ్లీస్ సభకు స్పాన్సర్ కాంగ్రెస్సే



ఆరు నెలల్లో జరిగే జీహెచ్ఎంసీ కార్పోరేషన్ ఎన్నికల్లో ఎంఐఎంను కూకటివేళ్లతో పీకయడానికే మేం పని చేస్తామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం పార్టీకి వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలు కోరుకుంటున్నారని సంజయ్ చెప్పుకొచ్చారు. హిందూ దేవుళ్ళను అవమానించిన వారితో కాంగ్రెస్, బీఆరెఎస్‌లు ఎలా కుమ్మక్కవుతాయని ఇప్పటికే ప్రజలు ఆయా పార్టీలపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఒత్తిడి మరింత పెరుగుతుందని, ఆరు నెలల తర్వాత జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో ప్రజలకు ఇదే గుర్తుకు వస్తుందని బండి సంజయ్ చెప్పారు. దారుస్సలాంలో నిర్వహిస్తున్న సభ.. కాంగ్రెస్ స్పాన్సర్ సభని సంజయ్ ఆరోపించారు. 77వేల ఎకరాల స్థలం ఉంది .. దాని ద్వారా వస్తున్న ఆదాయంతో ఏ పేద ముస్లింకయినా లబ్ది జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో వక్ఫ ఆస్తులు ఎన్ని , ఆదాయం ఎంత , ఎంతమందికి లబ్ది జరిగిందో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. వక్ఫ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా మజ్లిస్ పార్టీ హైదరాబాద్?లో నిర్వహించబోయే బహిరంగ సభకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహకారం అందిస్తోందని సంజయ్

2లో

# హైదరాబాద్లో మళ్లీ కొరడా ఝులిపిస్తోన్న హైడ్రా



ఆ మధ్య భాగ్యనగరంలో కూల్చివేతలతో రోజూ వార్తల్లో నిలిచిన హైడ్రా ఈ మధ్య కొంచెం నెమ్మదైంది. ఇవాళ మళ్లీ తన జులుం విదిల్చింది. హైదరాబాద్ రాయదుర్గం దర్గా వద్ద సర్వే నెంబర్ 5/2 లోని 39 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. అనుమతి లేని లే ఔట్‌లో రహదారులు నిర్మిస్తూ నార్నే ఎస్టేట్ సంస్థ ప్లాట్లు అమ్మకాలు చేపట్టినట్టు హైడ్రా గుర్తించింది. చెరువును కూడా కబ్జా చేసి ప్లాట్లుగా అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించిన హైడ్రా ఈ మేరకు చర్యలు చేపట్టింది.తాము రోజూ క్రికెట్ ఆడుకునే చోట ఆడనివ్వడం లేదని.. హైడ్రాకు అక్కడి యువకులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రంగంలోకి దిగిన హైడ్రా ఈ మేరకు చర్యలు చేపట్టింది. అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది.కొండపూర్‌లోని హాఫీజ్ పేట సర్వే నంబర్

2లో

# తాజ్ కృష్ణ హెూటల్ వద్ద యువతి హల్‌చల్.

హైదరాబాద్: బంజారాహిల్స్‌లోని ఏఐజీ ఆస్పత్రి వద్ద ఓ యువతి హల్?చల్ చేసింది. ఐదంతస్తుల ఆస్పత్రి భవనం ఎక్కి దూకేస్తానంటూ బెదిరింపులకు దిగింది. శివలీల అనే యువతి ఏఐజీ ఆస్పత్రిలో తాత్కాలిక ఉద్యోగిణిగా పని చేస్తున్నారు. ఆమెను యాజమాన్యం ఇటీవల

2లో

# నిమ్స్‌లో భారీ అగ్ని ప్రమాదం..



హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎమర్జెన్సీ వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సిబ్బంది, పేషెంట్స్ భయాందోళనకు గురయ్యారు. వేగంగా మంటలు వ్యాపించడంతో వార్డులలో నుంచి బ

2లో

# బీఆర్ఎస్‌లో కొత్త లొల్లి

అప్పట్లో వినిపించింది. అయితే అనూహ్యంగా ఆయన పార్టీ మారడంతో.. ఉపనేత నియామకం అక్కడే ఆగిపోయింది. ఈలోపే, అసెంబ్లీలో విప్‌గా ఎమ్మెల్యే వివేకానంద గౌడ్‌ను.. కౌన్సిల్‌లో విప్‌గా సత్యవతి రాథోడ్‌ని నియమించారు కేసీఆర్. కానీ ఇప్పటివరకూ అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నియామకాలు మాత్రం జరపలేదు. ఈ రెండు పదవుల్లో ఒకటి కేటీఆర్, మరొకటి హరీష్‌కు ఇవ్వొచ్చన్న చర్చ మొదలైంది. కానీ, అలా చేస్తే కుటుంబ పెత్తనం అనే ఆరోపణలు రావచ్చని కేసీఆర్ భావించినట్టు తెలుస్తోంది. ఈ ఇద్దరు అగ్రనేతల మధ్య పోటీ తీవ్రంగా ఉండటంతో.. ఏడాదిన్నర గడుస్తుననప్పటికీ అధినేత నిర్ణయం తీసుకోలేకపోతున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్, హరీష్‌లలో ఎవరికైనా ఒక డిప్యూటీ పోస్టు ఇచ్చి%ొ% తలసాని, సబితారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలలో ఒకరికి.. మరో డిప్యూటీ పోస్టు ఇచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

కౌన్సిల్లో అపోజిషన్ లీడర్‌గా మధుసూదనాచారి, డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్.. ఇద్దరు బీసీనేతలే ఉన్నారు. అక్కడ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్ట్‌ని ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించాలనే డిమాండ్ కూడా ఉంది. మొత్తానికి, బీఆర్ఎస్‌లో కీలకమైన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టుకోసం ఇద్దరు అగ్ర నేతల్లో .. బయట కనిపించని పోటీ ఉందనేది మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. దీన్ని అధినేత ఎలా హ్యాండిల్ చేస్తారో చూడాలి మరి..!

# హైదరాబాద్‌లో మజ్లీస్ సభకు స్పాన్సర్ కాంగ్రెస్సే

ఆరోపించారు.భాగ్యనగరంలో సభలు, సమావేశాలు, ఆందోళనల పేరుతో హైదరాబాద్‌లో అల్లర్లకు కాంగ్రెస్ పెద్దలు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే జరిగితే హైదరాబాద్?లో బెంగాల్ తరహా పరిస్థితులు ఉత్పన్నమవుతాయన్నారు. వెంటనే కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కారే బాధ్యత వహించాలని బండి సంజయ్ హెచ్చరించారు.

# నిమ్స్‌లో భారీ అగ్నిప్రమాదం..

సిబ్బంది, పేషెంట్స్ బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.అయితే, ఐదో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సిబ్బంది తెలిపారు. పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగ అలుముకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ప్రాణనష్టం, క్షతగాత్రులకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదు. కానీ ఎమర్జెన్సీ వార్డు కావడంతో పేషెంట్స్ ప్రాణభయంతో ఉక్కిరిబిక్కిరయ్యారని, పేషెంట్స్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉలిక్కిపడి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం అందాల్సి ఉంది. ఈ ఘటనపై నిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం స్పందించింది. నిమ్స్ ఎమర్జెన్సీ బిల్డింగ్ ఐదో అంతస్తులో ఆడిటోరియం వద్ద (నాన్ పేషెంట్ ఏరియా) షార్ట్ సర్క్యూట్ జరిగిందని తెలిపింది. పొగలు వచ్చిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, మంటలు అంటుకోకుండా చర్యలు తీసుకున్నారు. అక్కడెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని, అస్తి నష్టం కూడా జరగలేదని పేర్కొంది. ఈ అంశంపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు హాస్పిటల్ డైరెక్టర్ బీరప్ప గారితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని, అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

## తాజ్ కృష్ణ హోటల్ వద్ద యువతి హల్‌చల్.

విధుల నుంచి తొలగించింది. అయితే ఉద్యోగంలోకి తిరిగి తీసుకోవాలని సదరు యువతి కోరగా యాజమాన్యం తొలుత ఒప్పుకోలేదు. అయితే ఆగ్రహించిన యువతి ఆస్పత్రి భవనంపైకి ఎక్కింది. కిందికి దూకేస్తానంటూ బెదిరింపులకు పాల్పడింది. తనను ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది. అప్రమత్తమైన ఆస్పత్రి సిబ్బంది సమాచారం అందించగా.. బంజారాహిల్స్, పంజాగుట్ట పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. కిందికి దింపే ప్రయత్నం చేశారు. అయితే యువతి మాత్రం పోలీసులు, ఆస్పత్రి యాజమాన్యానికి చుక్కలు చూపించింది. తన వద్దకు వచ్చే ప్రయత్నం చేస్తే దూకేస్తానంటూ హెచ్చరించింది. దాదాపు రెండు గంటలపాటు అందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. ఈ రెండు గంటలపాటు పోలీసులు, ఆస్పత్రి యాజమాన్యం, యువతికి మధ్య ఫోన్‌లో చర్చలు జరిగాయి. చివరికి ఆమెను ఉద్యోగంలోకి తీసుకుంటామని ఆస్పత్రి అధికారులు చెప్పడంతో పోలీసుల హామీ మేరకు ఎట్టకేలకు కిందికి దిగింది. దీంతో కథ సుఖాంతం అయ్యింది. అయితే స్థానికులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని ఫొటోలు, వీడియోలు తీసేందుకు యత్నించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# రైతులకు మహాప్రసాదం భూభారతి

పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు.

# హైదరాబాద్లో మళ్లీ కొరడా ఝులిపిస్తోన్న హైడ్రా

79లో 39 ఎకరాలు భూమిపై సుప్రీంకోర్టులో కేసు ఉండగా ఏపీకి చెందిన టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు హైడ్రా దృష్టికి వెళ్లింది. రెవెన్యూ రికార్డులలో సర్వే నంబరు 79 ప్రభుత్వ భూమి, నిషేధిత జాబితాగా ఉంది. ఆ సర్వే నంబరు 79/1 గా సృష్టించి వసంత హోమ్స్ సంస్థ ప్రభుత్వ వ్యవస్థలను తప్పుదోవ పట్టించి అక్రమ నిర్మాణాలు చేపట్టిందన్నది ఆరోపణ.ఇప్పటికే 19 ఎకరాలను కాజేసి ఇళ్లు నిర్మించి అమ్మేసి.. ఇంకా ఖాళీగా ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆఫీసు కార్యాలయంతో పాటు.. పలు షెడ్డులు ఏర్పాటు చేసి వివిధ సంస్థలకు అద్దెకు యిచ్చింది వసంత హౌస్ నిర్మాణ సంస్థ. దీంతో ప్రహరీతో పాటు లోపల చేపట్టిన నిర్మాణాలు హైడ్రా అధికారులు తొలగించి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. అటు, వనస్థలిపురం ఇంజాపూర్‌లోనూ హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ పలు కాలనీలకు వెళ్ళే రోడ్డును ఆక్రమించినట్టు హైడ్రా అధికారులు గుర్తించి చర్యలు చేపట్టారు. రోడ్డు ఆక్రమణలపై హైడ్రా కు స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు.

# తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు..

తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది.రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్ కామ్ తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది.

శనివారం(ఏప్రిల్ 196) ఈ రెండు జపనీస్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది రేవంత్ సర్కార్. దీంతో రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాగ్రి నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి. టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే %ఐజు=చీ% గ్రూప్, జపాన్‌లో సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్ మరియు %హజూవషిఅటఅవస ూనిఅశ్రీశ్రీవస ఔశీతీఎవతీ (ూూఔ%) నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్‌లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్‌తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ , నియామకాలలో %ుూవీజూవీ%తో ఇప్పటికే సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో ఈ భాగస్వామ్యం ఆరోగ్యేతర రంగాలకు కూడా విస్తరించనుంది. రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందించే లక్ష్యాన్ని ఈ ఒప్పందాలు స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

## ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులకు నెలసరి ఆదాయం

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 19:** దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని డివిజన్ ఫీల్డ్ ఆఫిసర్ అశోక్ అన్నారు. తుంగతుర్తి మండలం బండ రామరం గ్రామంలోని ఐ కే పి వద్ల కొనుగోలు కేంద్రం వద్ద ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేయడం వలన రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

ఆయిల్ పామ్ తోట నాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది వారు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ. 4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.





నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు వారు సూచించారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగుచేస్తున్న పలు క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు ఎలగందుల రమేష్, రైతు గడ్డం సత్యనారాయణ, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు..

## జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం...
## తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
## అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు




మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు











నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) : గత రెండు రోజుల క్రితం కేపీహెచ్బీ డివిజన్ 3 ,4 ఫేస్ కు సంబంధించిన ప్రజలు మంచినీరు సరిగా రావడం లేదని నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అలాగని మోటార్లు సహాయంతో నీరు తీసుకుంటున్నా కేసులు పెట్టి మోటార్లు ఎత్తుకుపోతున్నారని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి మూడు, నాలుగు ఫేస్ ప్రాంతంలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లారు స్థానిక ప్రజలు గత పది ఏళ్ల కాలంలో ఇంత నీటి కొరత ఎప్పుడు రాలేదని, అంతేకాకుండా కలుషిత నీరు వచ్చి చేరుతుందని మోటర్లు సాయంతో నీరు తీసుకుంటున్న అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా తమపై కేసులు పెడుతున్నారని ఇలాగైతే ఏ విధంగా బతికేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాటర్ అధికారుల తో మాట్లాడి సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనివ్వద్దని గత పది ఏళ్ల కాలంలో ఎప్పుడు ఇలాంటి నీటి కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే నీటి కొరత ఏర్పడుతుందని ఎక్కడి కక్కడ నగరంలో చెరువులను ఎండగట్టి భూగర్భ జలాలు ఇంకిపోయేలా చేశారని. హైదరాబాద్ నగర ప్రాముఖ్యత దిగజారిపోయిందని. అంతేకాకుండా కెపిహెచ్బి కి నీటి నిలువ కోసం లక్షల గ్యాలన్లతో నీటి ట్యాంకు నిర్మించామని గతంలో ఎంతో పొదుపుగా నీటిని వాడుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేవారుమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన విధానం తెలియడం లేదని దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిన ఎడల ఊరుకునే ప్రసక్తే లేదని ఏదైనా ఇబ్బంది కలిగించిన నీటి సరఫరా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ మహానగరంలో ఒకప్పుడు బిందెలతో నీటి కోసం యుద్ధాలు జరిగేవని నేడు అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు

## మిల్లర్లు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలి

## రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొని రావాలి





నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 19 )మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో శనివారం శివలింగ ఎంఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాలు లేకుండా తేమ శాతం 17 ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకొని రావాలని అన్నారు. ఈ సందర్భంగా తూకం వేస్తున్న ధాన్యాన్ని పరిశీలించారు. తూకం లో ఎలాంటి తేడా లేకుండా చూసుకోవాలని అన్నారు. బెల్లి వీరయ్య అనే రైతుకి చెందిన వడ్ల తేమ శాతం పరిశీలించారు. అనంతరం నాగారం లోని వాసవి రైస్ మిల్లు తనిఖీ చేశారు. మిల్లర్లు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ పద్మ, సెంటర్ ఇంచార్జి లు నాగరాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసమే భూభారతి .. ఎమ్మెల్యే మందుల సామెల్

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి,(నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):

తిరుమలగిరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన భూభారతిపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు ఈ సమావేశానికి జిల్లా ఆదనపు కలెక్టర్ రాంబాబు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని రాక్షస ప్రభుత్వం నిరుపేద రైతుల ప్రజల భూములను ధరణి పేరుతో అక్రమంగా కొల్లగొట్టి రాష్ట్రంలో నైజాం ప్రభుత్వాన్ని కొనసాగించిందని అన్నారు రైతుల భూములను లాక్కొని ఆ పార్టీ నాయకులు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని అని చెప్పారు రాష్ట్రంలో వేలాది ఎకరాల భూమిని కొల్లగొట్టిన ఘనత కేసిఆర్ కుటుంబానికే దక్కిందని అని చెప్పారు ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఎదురు తిరిగి ఓటు ద్వారా పడగొట్టారని అన్నారు రాష్ట్రంలో వారి అరాచకాలు అరాచక పాలను అంతమొందించి ప్రజాస్వామ్య పాలనకు ఓటు అనే ఆయుధంతో అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆదేశాలతో రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తూ ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు రైతుల సంక్షేమం కోసం వారి క్షేమం కోసమే ధరణి రద్దుచేసి



భూబా రతి ని తీసుకువచ్చారని అన్నారు ఈ భూభారతిలో రైతులు హక్కులను వారికున్న భూమిని పొందుపరిచి వారి ఏవైనా తప్పులు దొరికే స్థానికతహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి వారి హక్కులను పొందవచ్చునని చెప్పారు గతంలో ఈ అవకాశం లేదని అని అన్నారు కలెక్టర్ ఆధ్వర్యంలోనే భూ సమస్యలను పరిష్కరించాలని ఉండే కానీ నేడు అందుకు విరుద్ధంగా ధరణి రద్దు చేసి భూభారతి ద్వారా తాహాసిల్ కార్యాలయంలోనే సంబంధించిన ఫిర్యాదులు పరిష్కరిస్తున్నరనిఅన్నారు . ఈ కార్యక్రమానికి అధికారులతో పాటు న్యాయవాదులు న్యాయ సేవా అధికార సంస్థలు స్వచ్ఛంద సంస్థలు కూడా రైతులకు ప్రజలకు సలహాలు ఇవ్వవచ్చునని అని చెప్పారు సంక్షేమ పాలనలో సంక్షేమ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు రుణమాఫీ సన్నబియ్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు చేస్తూ ప్రజా అబిమానాన్ని చురకొన్నారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు రాష్ట్ర వ్యవసాయ సహకార కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ మండల తాసిల్దార్ హరి ప్రసాద్ ,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏల్సోజు చామంతి నరేష్, పి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ ఎంపీడీవో లాజర్ ఏవో నాగేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ షేక్ జాన్ మమ్మద్ తో పాటు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకే జై భీమ్ జై బాబు జైసంవిధాన్ పాదయాత్ర

## చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర రైతు సమన్వయ సమితి సభ్యులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 19:

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని గ్రామంలోని రావులపల్లి రోడ్ నుండి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణిస్తుంటే బిజెపి వాళ్లు దాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. రాజ్యాంగం పైన దాడి జరుగుతుందని రాజ్యాంగంలో మార్పులు చేయాలని రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని తెలిపారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలిసి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని సుధాకర్, గుండగాని మహేందర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న( బి.ఎన్)జై బాబు, జై భీమ్ కో-ఆర్డినేటర్ మాచర్ల అనిల్ మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, జిల్లా నాయకులు దాసరి శీను, సంకినేని రమేష్, లింగంపల్లి హనుమంతు, లింగంపల్లి కొమురెల్లి, ఎరసాని లింగన్న, గుండగాని గోపాల్, గుండగాని మల్లయ్య, లింగంపల్లి లక్ష్మీనర్సు, దాసరి మధు, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు




# ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి బీ హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని గంగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గంగారంలో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని , ప్రజలకు కావాల్సిన అన్ని రకాల నగలు అందుబాటులో సరమైన ధరలకు లభించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నగలు లభించడం గొప్ప విషయం అని, వినియోగదారులు దేవుళ్ళతో సమానము కావున వారి అభిరుచికి తగ్గట్టు వారి మన్ననలు పొంది జ్యువెలర్స్ రంగంలో దినదీనాభివృద్ధి చెంది మార్కెట్ లో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని నిర్వాహకులను అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలను రద్దు చేయాలి-పి ఓ డబ్ల్యు, ఐద్వా






నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 19: వచ్చేనెల హైదరాబాదులో నిర్వహించే ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని కోరుతూ ఐద్వా, పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన చేసి ఏవో సుదర్శన్ రెడ్డి గారికి వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల కోసం మహిళలను విలాస వస్తువులుగా చూపిస్తూ వారిని ఆట బొమ్మల గా మారుస్తూ ప్రపంచ 72వ అందాల పోటీలను హైదరాబాదులో నిర్వహించడాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తున్నారు, అందాల పోటీలు నిర్వహించి వందల కోట్లు డబ్బులు ఖర్చు చేసి తెలంగాణ ప్రతిష్టను పెంచుతామని చెప్పి దిగజారుస్తూ మహిళలను ఘోరంగా అవమానిస్తున్న ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ మే 7 నుండి 31 వరకు నిర్వహించే అందాల పోటీలను రద్దు చేయాలని కోరుతూ ఏవో సుదర్శన్ రెడ్డి గారికి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఐద్వా నాయకులు సైదమ్మ, జ్యోత్స్న, డబ్ల్యు జిల్లా నాయకులు లక్ష్మీ పావని కట్ట కల్పన, అయితరాజు పద్మ, రేణుక, శ్రీదేవి, చిట్టి, గుండ గాని రేణుక, తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో మహిళా రైతు ఆత్మహత్య

నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 19) అనుమానాస్పద స్థితిలో మహిళా రైతు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పణిగిరి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వట్టే భద్రమ్మ ముత్తయ్య దంపతులకు ఇద్దరు కుమారులు మొదటి కుమారుడు వివాహం అయిన కొద్ది నెలలకే మరణించగా అప్పటికే నిండు గర్భిణీగా ఉన్న పెద్ద కోడలు కు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకొని కొంత నష్టపరిహారం చెల్లించి తన పుట్టింటికి పంపగా తాను మళ్ళీ తిరిగి 2023 సంవత్సరంలో అత్తగారింటికి వచ్చి నాకు ఆస్తిలో హక్కు ఉన్నదని వేధింపులు మొదలు పెట్టడం తో భద్రమ్మ ముత్తయ్య దంపతులు, చిన్న కుమారుడు పుల్లయ్యలు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకొని కొంత భూమిని ఆమె పేరిట పట్టా చేసారు. కానీ ఆమె మళ్ళీ కొంతమంది వ్యక్తుల ప్రోద్భలంతో తరుచూ గొడవలకు దిగుతూ తిరిగి ఆస్తిలో నాకు సగభాగం ఇవ్వాలంటూ మమ్మల్ని తీవ్ర మనస్తపానికి గురిచేస్తుందని, అంతేకాకుండా చేతికొచ్చిన వరి పంటను సైతం కోయకుండా అడ్డు పడుతుందని ఆ అవమానం భరించలేక మా అమ్మ ఆత్మహత్య చేసుకుందని మృతురాలి చిన్న కొడుకు ఆవేదన వ్యక్తం చేసాడు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు క్లూస్ టీమ్ తో వివరాలు సేకరించి, అనంతరం పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు.



# ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): కూకట్ పల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు వారి నివాసం వద్ద వారి అభిమానులు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ పాల్గొని రాజేశ్వరరావు సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేయించారు, పాత్రికేయ (జర్నలిస్ట్) మిత్రుల కోసం వడ్డేపల్లి రాజేశ్వరరావు పెద్ద మనసు చేసుకొని వారి అభ్యున్నతకి పాటుపడుతూ సంక్షేమ నిధి కోటి రూపాయలు ప్రకటించి ఈరోజు తన పుట్టినరోజు సందర్భంగా 25 లక్షల రూపాయలు చెక్కు ఈటల రాజేందర్ చేతుల మీదుగా జర్నలిస్టు మిత్రులకు రాజేశ్వరరావు అందజేశారు, తదనంతరం రాజేశ్వరరావు జన్మదిన పురస్కరించుకొని కూకట్పల్లి స్వచ్ఛభారత్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఈటల రాజేందర్ మరియు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి దుప్పట్లు అందజేశారు, అమోర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్ష మరియు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేటువంటి దాతలను అభినందించారు.

మరియు పేద మధ్యతరగతి నిరుపేద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ పొందినటువంటి మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా మహిళలకు రాజేశ్వరరావు అందజేశారు. విద్యార్థులకు పేద మహిళలకు నిరుపేదలకు అండగా నిలుస్తూ నాయకుడిగా అందరివాడుగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని,ఆ భగవంతుడు రాజేశ్వరరావు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, జిహెచ్ఎంసి సిబ్బంది, వివిఎస్ఆర్ మరియు విఆర్ఆర్ అభిమాన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరదనీటి కాలువ నిర్మాణ పనులపై ఎస్ ఎన్ డి పి అధికారులతో....కార్పొరేటర్ సమీక్ష సమావేశం



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి బీ మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులు పరిసర ప్రాంత కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు మార్పులు చేర్పులపై గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఎస్ ఎన్ డిపి చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు , సంబంధిత అధికారులతో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎఫ్సీఐ వీడియో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శనివారం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఎస్ ఎన్ డిపి అధికారులతో గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాలువ నిర్మాణ పనుల మార్పు చేర్పుల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు చేపట్టినటువంటి వరద నీటి కాల్వ నిర్మాణ పనులను, పరిసర ప్రాంతా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు వరద నీటి కాలువ నిర్మాణం పై అధికారులతో కలిసి సమావేశం నిర్వహించిన అనంతరం మార్పు చేర్పులు చేయడం జరిగింది అని, వరద నీటి కాలువ నిర్మాణం మార్పులు చేర్పులపై అధికారులు సానుకూలంగా స్పందించడం జరిగింది, అని త్వరలోనే వరద నీటి కాలువ నిర్మాణం పనులను పున ప్రారంభించిన పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలపడం జరిగింది, కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు డి ఈ వాసిధర్, ఎఈ వెంకటేష్ కాలనీ వాసులు, రవీందర్ రెడ్డి, సమ్మెట ప్రసాద్, సుప్రజ, ఉమాకిషన్, జగన్, వెంకట్, సీతారాం శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో అడవుల సంరక్షణకు చర్యలు

వేసవిలో వన్యప్రాణులు నీరు దొరకక అల్లాడుతుంటాయి. అలాగే చిన్న పొరపాటుతో అడవిలో మంటలు చెలరేగి చెట్లు ఆహుతవుతాయి. మంటలు అంటుకోకుండా, వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అటవీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నారు. అటవీ ప్రాంతంలో సాసర్ పిట్లు, ఫైర్లైన్స్, చెక్డ్యాంలో నీరు నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రోడ్డువైపు ఉన్న అడవుల్లో ఫైర్లైన్స్ తీశారు. జిల్లాలో మంథని, పెద్దపల్లి రెండు ఫారెస్టు రెంజర్లు ఉన్నాయి. మొత్తం 14 మండలాల్లో 10 మండలాల్లో అడవులు విస్తరించి ఉన్నాయి. పెద్దపల్లిలో 9 సాసర్ పిట్లు, మంథని రేంజ్లో 15 సాసర్ పిట్లు ఏర్పాటు చేశారు. అడవుల్లో ఉన్న వన్యప్రాణులు తాగు నీటి కోసం గ్రామాలు, పట్టణాలకు రాకుండా ఉండేందుకు సాసర్ పిట్లు ఏర్పాటు చేసి నీరు నింపుతున్నారు. రైతులు వేసిన పంటల నుంచి గడ్డి, పత్తి కట్టెలు, తదితర వ్యర్థాలు తగులబెట్టడం వల్ల ఆ నిప్పులు అడవిలో పడి మంటలు చెలరేగుతున్నాయి, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్య పరుస్తున్నారు. బీడీ, సీగరేట్ తాగినప్పుడు ఆర్పి వేయాలని, పంటల నుంచి వెలువడే వేస్టేజీని తగుల బెట్టేటప్పుడు పూర్తిగా చల్లారేలా రైతులు చూడాలని సూచిస్తున్నారు. బీడీలు, సిగరేట్లు కాల్చినప్పుడు ఆర్పి వేయాలని ప్రచారం చేస్తున్నారు. అడవులు తగులబడడం వల్ల మొక్కలు, చెట్లు కాలిపోతాయి. వన్యప్రాణులకు హానీ కలిగే ప్రమాదం ఉంది. రోడ్ల వెంట సిగరేట్లు ఆర్పకుండా పడేయడం వల్ల చెట్ల నుంచి రాలిన ఎండిన ఆకులు అంటుకొని అడవులు తగులబడుతాయని, రోడ్డుకు అడవులకు మధ్య 5 మీటర్ల విస్తీర్ణంలో రోడ్డువెంట ఎండు ఆకులను తొలగిస్తున్నారు. ఇందుకోసం కిలోమీటర్ల ఫైర్ లైన్స్ చేస్తున్నారు. దీంతో మంటలు ఫైర్ లైన్స్ వరకు వెళ్ళి అక్కడే ఆగిపోతుంది. అడవుల్లో మంటలు ఏర్పడినప్పుడు చెక్డ్యాం నీటితో మంటలు ఆర్పే ఏర్పాటు చేశారు. అడవులు మంటల్లో అంటుకున్నప్పుడు సమాచారం రాగానే సిబ్బందిని మంటలను ఆర్పి వేస్తారు.

# భూ భారతి చట్టంతో పేదల భూములకి రక్షణ

- ఇంటి స్థలాలకు పాస్ పుస్తకాలు
- భూ భారతి చట్టం తీసుకొచ్చిన ప్రభుత్వాన్ని ప్రజలు అశ్వీరదించాలి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 19)
భూ భారతి చట్టం ద్వారా పేదల భూములకి రక్షణ ఏర్పడిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.శనివారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్ పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని భూమికి రైతుకి విడదీయరాని అనుబంధం ఉందని,కానీ గత పాలకులు పేదవారి సొంత భూమికి వారు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా ధరణి పేరుతొ భూములు దోచుకున్నారని నేడు భూ భారతి చట్టంతో ధరణి దరిద్రం వదిలిందని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి స్థలాలకి పాస్ పుస్తకాలు ఇవ్వబోతున్నామని, రైతు భరోసా, రుణ మాఫీ, సన్న రకం వడ్లకి బోనస్ ఇలా రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని 2024 ఆగస్టు 1 న సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ సి వర్గీకరణ చేశామని, కుల గణన చేపట్టి 56 శాతం ఉన్న బి సి లకి ప్రాధాన్యత నిస్తూ స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని,తెలంగాణ లో ప్రతి పేద వారు సన్నబియ్యం బువ్వ తినేలా ఉగాది పండుగ రోజు నుండి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. పేద ప్రజల భూములను కాపాడే భూ భారతి చట్టం తీసుకొచ్చిన ప్రభుత్వాన్ని ప్రజలు అందరు అశ్వీరదించాలని అన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు 279 గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ) లను నియమించబోతున్నారని తెలిపారు.తదుపరి భూ భారతి చట్టం సెక్షన్ ల వారీగా వివరిస్తూ
సెక్షన్ 4 ద్వారా (1971 ఆర్ ఓ ఆర్ చట్టం)రికార్డులో తప్పుల సవరణ, భూమి పై ఉండి రికార్డులో నమోదు లేకపోతె దరఖాస్తు చేసుకోవాలని, ధరణిలో ఈ అవకాశం లేదని తెలిపారు.సెక్షన్ 5 ద్వారా వ్యవసాయ భూముల కొనుగోలు, గిఫ్ట్, తనఖ బదిలీ లు, బాగపంపకాలు ద్వారా తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి మ్యుటేషన్ చేసి హక్కులు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకం జారీ చేస్తారు.
స్లాట్ బుకింగ్ సామాన్యులు కూడా బుక్ చేసే విధంగా ఈ చట్టం రూపొ%శీ%డించారు.సెక్షన్ 6 ద్వారా సాదా బైనమా ద్వారా క్రమబద్ధికరణ 2014 జూన్ 2 కంటే ముందు సాదా కాగీతం ద్వారా కొనుగోలు చేసిన వారు భూమి పై 12 సం. లు కబ్జా లో ఉండి 2020 అక్టోబర్ లో ధరఖాస్తు చేసుకున్న వారు ఆర్ డీ ఓ విచారణ చేసి ప్రస్తుత స్టాంప్ డ్యూటీ చెల్లించి హక్కుల రికార్డ్ లో నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారు.సెక్షన్ 7:వారసత్వ%శీ%గా వచ్చిన భూములు పౌతి చేసేటప్పుడు కుటుంబ సభ్యులకి నోటీసులు జారీ చేసి వారం వెయిటింగ్ పీరియడ్ ఉంటుందని ఈ సమయంలో కుటుంబ సభ్యులు అభ్యంతరాలు చేయవచ్చు అని ఏమి అభ్యంతరాలు లేకపోతే తహసీల్దార్ మ్యుటేషన్ చేస్తారని ఒకవేళ తహసీల్దార్ మ్యుటేషన్ చేయకపోతే 30 రోజులలో ఆటోమేటిక్ గా డీముడ్ మ్యుటేషన్ జరుగుతుందని తెలిపారు.సెక్షన్ 8 ద్వారా సివిల్ రెవిన్యూ కోర్ట్,లోక్ అదాలత్ అసైన్మెంట్, 38 ఈ, 13 బి, ఓ ఆర్ సి, సేల్ సర్టిపికెట్ మొదలగు వాటి గురించి ఆర్ డీ ఓ కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.
సెక్షన్ 13 ద్వారా గ్రామ రెవిన్యూ రికార్డులు: గతంలో రికార్డులు జమబంది చేసే వారని ధరణి లో రద్దు చేసారని ఇప్పుడు ప్రతి సంవత్సరం గ్రామ లెక్కలలో మ్యుటేషన్ జరిగిన ప్రతి సారి మార్పులు జరుగుతాయి.అలాగే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.
సెక్షన్ 15 ద్వారా అప్పీల్ వ్యవస్థ:
తహసీల్దార్ లు చేసిన మ్యుటేషన్ లపై ఆర్ డీ ఓ కి, ఆర్ డి ఓ చేసిన మ్యుటేషన్ లపై కలెక్టర్ కి అప్పీల్ చేసుకోవచ్చు అని తెలిపారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదు కోర్ట్ లను ఆశ్రయించాల్సిందే.
సాధాబైనామా ధరఖాస్తులు ధరణిలో పరిస్కారం కాలేదని భూ భారతిలో నాగారం మండలంలో 4037 సాధాబైనామ ధరఖాస్తులు పరిశీలించి క్రమబద్ధికరిస్తామని
గతంలో గ్రామ స్థాయి లో వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లుండెవరని ధరణి అమలు తర్వాత గ్రామాలలో అధికారులు లేరని ఇప్పుడు రెవిన్యూ వ్యవస్థ ని పటిష్ట పర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారితో పలు సమస్య లు గ్రామ స్థాయి లో పరిస్కారం అవుతాయని తెలిపారు. ఈ చట్టంలో. రైతుల భూమి రికార్డులలో భద్రంగా ఉంటుందని,ప్రజలు కోర్ట్ లు చుట్టూ తిరగకుండా అప్పీల్ వ్యవస్థ రూపొదించరని తెలిపారు. రెవిన్యూ అధికారులు ప్రజలకి సహకరిస్తు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎం పి డి ఓ మారయ్య, మండల వ్యవసాయ అధికారి పి కృష్ణకాంత్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి, వైస్ చైర్మన్ వెంకన్న,పి ఎ సి ఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సమావేశంలో డీ ఈ

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఫస్ట్ వార్డ్ సమావేశం మున్సిపల్ డిఈ సాయినాథ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. కమిటీ సభ్యునిగా తవిటీ ప్రశాంత్ కుమార్ ముదిరాజ్ పాల్గొని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఫస్ట్ ఫేస్ గా గుర్తించి ప్లాట్ ఉన్న నిరుపేద కుటుంబాలకి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని సభ లో చర్చించడం జరిగింది కావున గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ అనిల్ ,కన్వీనర్ శివకుమార్ , కమిటీ సభ్యులు లక్ష్మీ, నాశ్రీన్ సుల్తానా తదితరులు పాల్గొనడం జరిగింది.



# మన బడిని మనమే బాగుచేసుకుందాం..

## ఒకే వేదికపైకి 25 ఏండ్ల చిన్ననాటి స్నేహితులు నేడు ఈటూరు లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 19)
మండల పరిధిలోని ఈటూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు పూర్వ విద్యార్థులు ఈటూర్ డెవలప్మెంట్ సొసైటీని స్థాపించారు. నేడు ఆదివారం ఈటూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సొసైటీ విద్యావంతులు ఈటూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వాసం ప్రభాకర్, చింతలరెడ్డి వేణుగోపాల్రెడ్డి, డాక్టర్ బండి సాయన్న, డాక్టర్ గుండు కిష్టయ్య ఆధ్వర్యంలో పాఠశాల 25 ఏండ్ల పూర్వవిద్యార్థుల సౌజన్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.అందులో భాగంగా పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. 25 ఏండ్లుగా పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలవనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, విశిష్ట అతిథులుగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహ, ప్రత్యేక అతిథులుగా జిల్లా విద్యాధికారి కె.అశోక్, అడిషనల్ ఎస్పీ కొండం పార్థసారథి, మండల ఎంఈవో, మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, సీఐ, ఎస్ఐ పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# నిర్మాణ కార్మికుల చట్టంలో ఇతర కార్మికులు నమోదు కాకూడదు

**జిల్లా కార్మికాధికారి: కె. విజయభాస్కర్ రెడ్డి**

నమస్తే హైదరాబాద్ :
భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో కేవలం బోర్డు గుర్తించిన భవన మరియు ఇతర నిర్మాణ పనులు చేసే మేస్త్రీలు, కార్మికులు విధిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఇతర పనులు చేసే కార్మికులు చేసుకోకూడదని అలా చేసుకుంటే చట్టరీత్యా నేరమని ఖమ్మం జిల్లా కార్మికాధికారి కె.విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.
శనివారం ఉదయం సత్తుపల్లి లోని రింగ్ సెంటర్ వద్ద గల భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు తమ జీవనాధారంగా లేబర్ ఇన్సూరెన్స్ పాలసీ పేరుతో ప్రజలలో తిరుగుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో పథకాలను ఎరగా చూపి ప్రజలను మోసం చేస్తూ వారి నుండి డబ్బులు దండు కు%శీ%టున్నారని అలాంటి వారిని నిరోధించాల్సిన బాధ్యత కార్మికులపై కూడా ఉందని అప్పుడే భవన నిర్మాణ కార్మికుల నిధులు సక్రమంగా ఖర్చు అవుతాయని, నిజమైన భవన ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.భవన నిర్మాణ కార్మికుని కానీ వ్యక్తికి ఒక్క పైసా కూడా చేరకుండా ఉండేదానికి జిల్లా స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలనలు చేస్తున్నట్లు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.
ముందుగా తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ఆదేశాల మేరకు సత్తుపల్లి సహాయ కార్మికాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని రింగ్ సెంటర్ లోని లలితకుమారి ఆసుపత్రి వీధి వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. కార్మికులకు స్వయంగా త్రాగు నీరు పోసి చూపరులను ఆకట్టుకున్నారు. పట్టణ ప్రాంతాలలో అడ్డాల వద్ద వేసవి కాలంలో వడదెబ్బకు భవన నిర్మాణ కార్మికులు గురి కాకూడదనే సదుద్దేశంతో, దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి రాష్ట్ర వ్యాప్తంగా అడ్డాల




వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మికులు అట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్మికాధికారి కోరారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సత్తుపల్లి సహాయ కార్మికాధికారి వెంగమ్మ,కార్యాలయ జూనియర్ సహాయకులు శ్రీనివాస్,సబార్డినేట్ లు సయ్యద్ మసూబ్,సంతోష్, సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్, ఏ.ఐ.టి.యు.సి అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నేత నిమ్మటూరు రామకృష్ణ,శ్రీను,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగందర్


నమస్తే హైదరాబాద్ :
గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ పండుగ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ ర్యాలీని జిల్లా కన్వీనర్ పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగందర్ , తుంపాల కృష్ణ మోహన్ లు పాల్గొని జండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి యేసు క్రీస్తు ప్రభువు మరణించి తిరిగి బ్రతకడం గొప్ప విషయం . ఈ గొప్ప దేవుడిని మనం ఆరాధించడం చాలా మంచిది . ప్రభువు ఆశీర్వాదాలు మనకందరికీ వుండాలని ఆకాంక్షించారు






. జి టి ఎస్ ఎస్ సంస్థ రెవరెండ్ బిషప్ జాకబ్ ప్రారంభం ప్రార్ధన చేశారు .ఈ ర్యాలి ఖమ్మం పట్టణములోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ట్యాంక్ బండ్ వరకు కొనసాగింది . ఈ కార్యక్రమములో చాలా మంది ప్రముఖులు పాస్టర్స్ ఎర్నెస్ట్ పాల్ , ఏర్పుల ప్రభాకర్ రావు , జాకబ్ ఐపిసి , ప్రభు ప్రకాష్ , వేముల సత్యం , చిన్ని డేవిడ్ , రమేష్ పాల్ , జయరావు , సురేష్ , ఆనంద్ పాల్ , తిమోతి , బాలస్వామి , పాల్ సంజీవరావు , పాల్ రాజ్ , సామ్యేల్ ఫిన్ని , రవికిరణ్ , ఐజెక్ , శ్యామ్ బాబు , పాల్ చర్చి పెద్దలు , క్రైస్తవులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని రన్ ఫర్ జీసస్ ర్యాలీని విజయవంతం చేశారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ



నమస్తే హైదరాబాద్ :
హైదరాబాద్ శంకరపల్లి వాస్తవ్యులు ఉడతనేని మధుసూదనరావు-జ్యోతిశ్రీల కుమారుడు వికాస్ చౌదరి వివాహం, ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన బొప్పన ఖాదర్ బాబు-ఉమాజ్యోతి ల కుమార్తె నాగప్రియతో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై, నూతన వధూవరులను నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి సంతోషంగా దాంపత్య జీవితం సాగించాలని, అష్టైశ్వర్యాలు సుఖ, సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. వధూవరులకు ఉజ్వల భవిష్యత్తు కోరుతూ హృదయపూర్వక వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మధిరలో రూ.7233 లక్షల అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- మధిర మండలం సిరిపురంలో చెక్ డ్యాం, ఐటి కళాశాల, జూనియర్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఈనెల 21న మధిరలో నిర్వహించే మెగా జాబ్ మేళాను ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- 5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా జరగనున్న మెగా జాబ్ మేళా

నమస్తే హైదరాబాద్ :
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆది, సోమవారాల్లో ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఆదివారం మధిర మండలంలోని పలు గ్రామాల్లో రూ.7233 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. సోమవారం నాడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలోహా మధిర పట్టణంలో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆదివారం హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకుంటారు. సిరిపురం గ్రామంలో జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికిన అనంతరంహా 471 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా గ్రామంలో 500 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. 1137.21 లక్షల రూపాయలతో ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన తరువాత స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఆ తర్వాత సిరిపురం గ్రామం నుంచి మహాదేవపురం గ్రామానికి చేరుకుని వైరా రివర్ పై మహాదేవపురం వద్ద 1213.95 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి నుంచి రాయపట్నం గ్రామానికి చేరుకుంటారు. వైరా రివర్ కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద 1906 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని భోజన విరామం అనంతరం అంబారుపేట గ్రామానికి చేరుకుంటారు. అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు 2000 లక్షల రూపాయలతో విస్తరిస్తున్నహా ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఏరియా బ్లాక్ కమిటీ నాయకులతో సమావేశం అవుతారు.



ఈనెల 21న మెగా జాబ్ మేళా
మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి నిరుద్యోగులతో ఇంట్రాక్షన్ అవుతారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సుమారు 80 కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్



నమస్తే హైదరాబాద్ :
ఇటీవల అనారోగ్యంతో మరణించిన కామేపల్లి మండలం, పండితాపురం గ్రామానికి చెందిన బానోత్ రాములు మరియు రుక్కి తండ గ్రామపంచాయతీ బండిపాడు గ్రామానికి చెందిన కుర్సం బిక్షం దశదినకర్మ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ యజమానిలేని లోటు ఆ కుటుంబానికి ఎంతో నష్టమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, బానోతు భీముడు, బానోత్ వీరన్న, బాసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, మేకల మల్లికార్జునరావు, కుర్సం రవి కుర్సం నాగేశ్వరరావు, కుర్సం శ్రీనివాస్, గుగులోత్ రవి జాటోత్ మంగుతు,, ముత్తెబోయిన సత్యనారాయణ, జాటోత్ సుక్కో, నాగరాజు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసిన రజాక్

నమస్తే హైదరాబాద్ :,:స్థానిక సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓసి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై పిఓ తో చర్చించారు. కిష్టారం ఓసి లో మాన్ పవర్ సర్దుబాటు చేయడంతో పాటుగా ముఖ్యంగా టెక్నీషియన్స్, ఫిట్టర్లు, ఎలక్ట్రిషన్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల పలు సమస్యలు మరియు ఓసి లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఏర్పాటుచేసిన క్యాంటీన్, రెస్ట్ హాల్ లో సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. క్యాంటీన్ లో ఉద్యోగులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతి కుమార్, నాగ ప్రకాష్, నాయకులు హేమంత్, దొంతిమళ్ల శ్రీనివాస్, అఫ్రోజ్, నజీర్, కోటి, మురళి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారి తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం-ట్రాఫిక్ ఏసీపీ

నమస్తే హైదరాబాద్ : :వాహనాలు నడిపిన ఎనిమిది మంది మైనర్ల యొక్క తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల యొక్క తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేసి వాహనమును సీజ్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా బి. నాగలక్ష్మి (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల రూపాయలు విధించినట్లు తెలిపారు.కావున మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.

## సమంత సి.హెచ్.పి లో డి.ఎఫ్.డి.ఎస్ సిస్టం అమలు చేయాలి

### ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్!



**నమస్తే హైదరాబాద్ :**
సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డి.జి.ఎం సోమశేఖర్ ను కలిసిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్.

సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి సింగరేణిలో సమిష్టి కృషితో అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న ఉద్యోగులకు , అధికారులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థ దేశంలో బొగ్గు పారిశ్రామిక రంగంలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తుంది అని తెలియజేశారు. సింగరేణిలో అదునాతన టెక్నాలజీ డి.ఎఫ్.డి.ఎస్.ఎస్ ( డ్రై ఫాగ్ డస్ట్ సపరేషన్ సిస్టం ) డస్ట్ నియంత్రించుటకు త్వరగా అమలు చేసి కార్మికుల ఆరోగ్యం, సంక్షేమానికి కృషి చేయాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు, సీతారామరాజు, బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ), కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జే.వి.ఆర్ ఓసి ), నాయకులు రామకృష్ణ, రమేష్, వెంకన్న, నాగేందర్ రావు, వెంకటేశ్వర్లు, నవీన్, రత్నాకర్, మురళి, రమేష్ , నగేష్, మోహన్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిన్నారి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

- స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం!
- స్ఫూర్తి ఫౌండేషన్ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి తల్లిదండ్రులు!




**నమస్తే హైదరాబాద్ :** కల్లూరు: ఓ నిరుపేద చిన్నారి చదువుకు స్ఫూర్తి పౌండేషన్ చేయూత నందించి పెద్ద మనస్సు చాటుకుంది. పట్టణంలోని తల్లాడ మండల పరిది రామానుజవరం గ్రామానికి చెందిన ఆనందకుమార్, పద్మ గత 20 సంవత్సరాలుగా కల్లూరులో అక్కడక్కడ అద్దె భవనాల్లో నివాసము ఉంటూ కల్లూరులోనే స్థిర పడ్డారు అందులో బాగంగా వారి దంపతుల కుమార్తె వేల్పుల చిన్ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుతీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ భద్రాచలం లో నర్సింగ్ 3 వ సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. నిరుపేద కుటుంబం కావటం, ఈ మద్యనే ఆనందకుమార్ గుండె సంబందిత చికిత్స చేయించుకోవటంతో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ రావు విధులకు కూడా వెళ్ళలేఖ పోవటంతో ఇల్లు గడిచే పరిస్థితి కూడా కనాకష్టంగా మరింది. ఈ సమయంలో చిన్నారి కాలేజ్ ఫీజు చెల్లించాల్సి రావటంతో రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం తీవ్ర మానసిక వేధనకు గురైంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు పరకా రామారావు మానవతా దృక్పథంతో విషయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ దృష్టికి తీసుకువెళ్ళటంతో స్పందించిన ఫౌండేషన్ బాద్యులు విద్యకు అయ్యే ఖర్చు మొత్తం రూ. 75 వేల చెక్కును శనివారం చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులకు, ఉపాద్యాయులు వరకా రామారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. తమకు సహకరించిన స్ఫూర్తి ఫౌండేషన్ దాతలకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు..

**నమస్తే హైదరాబాద్ :**
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి నందు తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు తో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మమత నందు అజయ్ కుమార్ ఇంటివద్ద పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురి శుభాకాంక్షలు అందుకున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుటకు అన్ని నియోజకవర్గాల నుండి భారీగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు.







అనంతం మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్యలోనే అందర్ని నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రతి సంవత్సరం నా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నాను అది నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.

నేను ఈరోజు నా 59వ పుట్టినరోజు జరుపుకొని 60వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నానని ఇకనుండి నేను ఒక సీనియర్ నాయకుడిగా నా ప్రస్థానం కొనసాగుతుందని అందరు సీనియర్ నాయకులతో కలిసి పని చేస్తానని అన్నారు.

ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో గజమాలను క్రేన్ సహాయంతో వేసి ఘనంగా సత్కరించారు. యూత్ నాయకులు మాటేటి కిరణ్,మున్నా,చంటి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు మాజీ ఎమ్మెల్యే మదనలాల్,డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఎస్బిఐటి చైర్మన్ ఆర్ జె సి కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షుడు వీరు నాయక్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, సిడబ్ల్యుసి చైర్మన్ భారతి రాణి,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,జేఏసీ బిచ్చాల తిరుమలరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,కార్యదర్శి మెంతుల శ్రీశైలం,రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు,రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు మల్లాది వాసుదేవరావు, సాంబశివరావు,రామారావు, టీఎన్జీవో నాయకులు అఫ్జల్ హాసన్,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,పల్లా రాజశేఖర్,షకీనా మరియు పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి: సిపిఎం డిమాండ్

**నమస్తే హైదరాబాద్ :**
స్థానిక సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ.. అకాల వర్షాలు వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాడ్స్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా సరైన సమయంలో మిల్లులు అలాట్మెంట్ కాకపోవడం వల్ల అకాల వర్షాలు బారిన పడిని రైతు తీవ్రంగా నష్టపోతున్నారు, దీనివల్ల ఆరుకాలం పండించి పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ రైతులు నష్టపోతున్నారు. అదేవిధంగా మావిడి మొక్కజొన్న మిరప రైతులను కూడా ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని అన్నారు. కొనుగోలు



చేయడంలో లావు రకం ధాన్యాన్ని మిల్లర్లు కోత విధించటం దారుణమని అన్నారు. యాడ్స్ లో నల్ల పట్టాలు అందుబాటులో ఉంచాలని తేమశాతం తో సంబంధం లేకుండా త్వరగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, చావా రమేష్, ఓలేటి శ్రీహరి, ఎస్ కే వలీ, చప్పిడి భాస్కర్, పాకలపాటి ఝాన్సీ, వెంకట్రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం

### ఇకపై భూ భారతి చట్టంతో ప్రతి సమస్య పరిష్కారం-ఎమ్మెల్యే మేఘా రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** గత పదేళ్ళుగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతో రైతులకు ఉన్న భూ సమస్యలను గ్రామీణ స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చున ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డా.మల్లురవి ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంతో గ్రామాల్లో నెలకొన్న ప్రతి భూ సమస్యను పరిష్కరించుకోవచ్చునని సమస్యలున్న ప్రతి రైతు స్థానికంగా ఉండే తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి , ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్గ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా



# డ్రగ్స్ కేసులో అరెస్ట్.. టాలీవుడ్ నటుడికి బెయిల్..

దసరా సినిమా విలన్ , మలయాళ నటుడు షైన్ టామ్ చాకోను డ్రగ్స్ కేసులో కేరళ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎర్నాకుళం నార్త్ పోలీసు స్టేషన్‌లో నాలుగు గంటల పాటు విచారించిన తరువాత టామ్ చాకోను అదుపు లోకి తీసుకున్నారు. %చీణూూ% చట్టం కింద టామ్ చాకోను అరెస్ట్ చేశారు. అయితే కోర్టులో చాకోకు ఊరట లభించింది. కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో పోలీసులు ఆయన్ను విడుదల చేశారు. కొద్ది రోజుల క్రితమే టామ్ చాకోపై నటి విన్సీ కూడా తీవ్ర ఆరోపణలు చేశారు . డ్రగ్స్ మత్తులో తనతో అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేశారు. కొచ్చి లోని ఓ హెూటల్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతోందని సమాచారం రావడంతో పోలీసులు రైడ్ చేశారు. అయితే పోలీసులు రాకముందే మూడో అంతస్తులో ఉన్న చాకో కిటికీ నుంచి కిందకు దూకి పారిపోయాడు.. చాకో పారిపోతున్న దృశ్యాలు సీసీటీవీకి చిక్కాయి. విచారణకు హాజరుకావాలని అతడికి సమన్లు జారీ చేసిన పోలీసులు తరువాత అరెస్ట్ చేశారు. తెలుగులో దసరా సినిమాలో విలన్‌గా నటించాడు షైన్ టామ్ చాకో.బాలకృష్ణ హీరోగా నటించిన డాకు మహారాజు సినిమాలో కూడా చాకో నటించాడు. హెూటల్‌లో షైన్ చాకోకు డ్రగ్స్ సప్లై చేసిన నజీర్ అనే డ్రగ్ పెడ్లర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఆ రోజు ఇద్దరి మధ్య 20 వేల లావాదేవీలు జరిగినట్టు దర్యాప్తులో తేలింది. అయితే తాను డ్రగ్స్ తీసుకోలేదని చాకో చెబుతున్నాడు. హెూటల్ నుంచి ఎందుకు పారిపోయారని పోలీసులు ప్రశ్నిస్తే , తనపై కొందరు గూండాలు దాడి చేస్తారన్న భయంతో అక్కడి నుంచి పారిపోయినట్టు సమాధానం చెప్పాడు. షైన్ టామ్ చాకో తెలుగులో దసరా సినిమాతో పాపులర్ అయ్యాడు. న్యాచురల్ స్టార్ నాని నటించిన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ తర్వాత సౌత్ ఇండస్ట్రీలో అతడికి వరుస అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంటున్నారు.



# మునగాకుతో ఆ లోపాన్ని సరిచేయొచ్చట..




మునగాకు, లేదా మోరింగా ఆకులను ఆరోగ్య ప్రయోజనాల గనిగా పిలుస్తారు. ఈ ఆకుకూరలను సాంప్రదాయ ఔషధంలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో వీటి పాత్రపై ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. మునగాకు శక్తిని, రక్తప్రసరణను, హార్మోన్ల సమతుల్యతను పెంచడం ద్వారా లైంగిక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.మునగాకులోని పోషకాలు

మునగాకులు విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (జింక్, ఐరన్, కాల్షియం), మరియు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి. ఈ పోషకాలు శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి మరియు ఒత్తిడిని తగ్గిస్తాయి, ఇవి లైంగిక ఆరోగ్యానికి కీలకం. జింక్, ముఖ్యంగా, పురుషులలో టెస్టోస్టెరాన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది, అలాగే స్త్రీలలో హార్మోన్ల సమతుల్యతకు సహాయపడుతుంది.

లైంగిక ఆరోగ్యానికి ప్రయోజనాలుశక్తి , స్టామినాకు: మునగాకులోని విటమిన్ %జ%, ఐరన్ రక్తప్రసరణను మెరుగుపరిచి, శారీరక శక్తిని పెంచుతాయి, ఇది లైంగిక సామర్థ్యాన్ని పెంచుతుంది.ఒత్తిడి తగ్గింపు: యాంటీఆక్సిడెంట్లు ఒత్తిడి హార్మోన్లను తగ్గించి, మానసిక శాంతిని ప్రోత్సహిస్తాయి, ఇది లైంగిక ఆసక్తిని పెంచుతుంది.హార్మోన్ల సమతుల్యత: మునగాకులోని పోషకాలు హార్మోన్ల అసమతుల్యతను సరిచేస్తాయి, ఇది పురుషులు మరియు స్త్రీలలో సంతానోత్పత్తి ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది.స్త్రీల సమస్యలకు చక్కని పరిష్కారం..స్త్రీల ఆరోగ్య సమస్యలను సహజంగా పరిష్కరించే శక్తివంతమైన ఆహారంగా ఈ ఆకులకు పేరుంది. ఈ ఆకుకూరలు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండి, రుతుక్రమ సమస్యలు, రక్తహీనత, హార్మోన్ల అసమతుల్యత, సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సాంప్రదాయ ఆయుర్వేదంలో మునగాకు స్త్రీల శ్రేయస్సు కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.నారింజ కంటే 7 రెట్లు మిన్న..మునగాకులు విటమిన్లు ఎ, సి, ఇ, జింక్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియంతో నిండి ఉన్నాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడమే కాక, హార్మోన్ల సమతుల్యత, రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. మునగాకులో నారింజ కంటే 7 రెట్లు ఎక్కువ విటమిన్ సి, పాల కంటే 4 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది, ఇవి స్త్రీల ఆరోగ్యానికి కీలకం.

ఎలా ఉపయోగించాలి?మునగాకును కూరలు, సూప్‌లు, లేదా స్మూతీలలో చేర్చవచ్చు. రోజూ ఒక చిన్న గిన్నె మునగాకు కూర తినడం లేదా మునగాకు పొడిని ఆహారంలో కలపడం ద్వారా దాని ప్రయోజనాలను పొందవచ్చు. అయితే, అధిక మోతాదులో తీసుకోవడం మానుకోవాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యులను సంప్రదించాలి. చిట్కాలుతాజా మునగాకులను ఎంచుకోండి లేదా నాణ్యమైన మునగాకు పొడిని ఉపయోగించండి.మునగాకును అతిగా వండకుండా జాగ్రత్త వహించండి, ఎందుకంటే ఇది పోషకాలను కోల్పోయే అవకాశం ఉంది. లైంగిక ఆరోగ్యం కోసం మునగాకుతో పాటు సమతుల ఆహారం మరియు వ్యాయామం కూడా ముఖ్యం.

# ఐటీ రిటర్న్స్ ఫైల్ చేసేటప్పుడు పన్ను విధానం మార్చవచ్చా..?





ఆదాయపు పన్ను విధానం మార్పు అనేది మీ ఆదాయ వనరుపై ఆధారపడి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులలో రెండు వర్గాలు ఉంటాచిజ జీతం పొందే వ్యక్తులు (లేదా పెన్షనర్లు), వ్యాపారం లేదా వృత్తిపరమైన ఆదాయం ఉన్న వ్యక్తులు. అయితే జీతం పొందే వ్యక్తులు, పెన్షనర్లు ప్రతి సంవత్సరం తమ ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు పన్ను విధానాలను మార్చుకోవచ్చు. టీడీఎస్ ప్రయోజనాల కోసం ఒక నిర్దిష్ట విధానాన్ని ఎంచుకోవడం గురించి మీరు మీ యజమానికి తెలియజేసినప్పటికీ వారు మార్చకపోతే మీరు మీ రిటర్న్ దాఖలు చేసే సమయంలో దానిని మార్చవచ్చు. మీరు మీ యజమానితో కొత్త విధానాన్ని ఎంచుకుంటే కానీ తరువాత అన్ని తగ్గింపులను లెక్కించిన తర్వాత పాత విధానం మరింత ప్రయోజనకరంగా అనిపిస్తే మీరు ఐటీఆర్ దాఖలు చేసే సమయంలో పాత విధానానికి మారవచ్చు.వ్యాపారం లేదా వృత్తి నుంచి ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారులు తమ పన్ను విధానాలను ఒక్కసారి మాత్రమే మార్చుకోవచ్చు. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్న తర్వాత వారు జీవిత కాలంలో ఒకసారి మాత్రమే పాత విధానానికి తిరిగి వెళ్లవచ్చు. పాత విధానానికి తిరిగి మారిన తర్వాత వారు భవిష్యత్ అంచనా సంవత్సరాల్లో కొత్త విధానాన్ని మళ్లీ ఎంచుకోలేరు. ఐటీ రిటర్న్లు దాఖలు చేసేటప్పుడు మిమ్మల్ని సెక్షన్ 115 బీఏసీ కింద కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవాలనుకుంటున్నారా? అని డిస్‌ప్లే అవుతుంది. మీరు కొత్త విధానాన్ని ఎంచుకోవాలనుకుంటే “అవును” లేదా పాత విధానాన్ని కొనసాగించడానికి “లేదు” ఎంచుకోవాలి. ఈ ఎంపిక మీ పన్ను గణన, చెల్లించాల్సిన మొత్తాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. మీరు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటూ వ్యాపార ఆదాయం కలిగి ఉంటే 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి మీ ఐటీఆర్‌ను దాఖలు చేయడానికి ముందు మీరు ఫారమ్ 10-ఐఈఏను దాఖలు చేయాలి.సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ అప్‌డేటెడ్ ఫారమ్స్‌ను విడుదల చేసిన తర్వాత ఐటీఆర్ ఫైలింగ్ ప్రక్రియ సాధారణంగా ఏప్రిల్‌లో ప్రారంభమవుతుంది. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఫారమ్‌లు ఈ నెలలో తెలియజేసే అవకాశం ఉంది. గత సంవత్సరం ఐటీఆర్ ఫామ్స్ ఫిబ్రవరిలో తెలియజేశారు. అలాగే ఏప్రిల్‌లో ఈ-ఫైలింగ్ ప్రారంభమైంది. ఈ-ఫైలింగ్ పోర్టల్ ఏప్రిల్ నెలాఖరుకు తెరిచే అవకాశం ఉంది. కానీ జీతం ద్వారా ఆదాయపు చెల్లించే ఉద్యోగుల్లో ఎక్కువ మంది సాధారణంగా జూన్ మధ్యలో దాఖలు చేయడం ప్రారంభిస్తారు.

# టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న స్పైడీ!



శనివారం సాయంత్రం జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరగబోయే %ఖూా% 2025 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై టాస్ గెలిచిన లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ లో మరో ముఖ్యాంశం ఏమిటంటే, రాజస్థాన్ కెప్టెన్ సంజు సామ్సన్ గాయం కారణంగా జట్టులో లేకపోవడం. ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ ఓవర్ ఓటమిలో కూడా సంజు గాయం వల్ల పూర్తిస్థాయిలో ఆడలేకపోయాడు. అతని గాయం తీవ్రంగా ఉండటంతో ఈ మ్యాచ్ లో పాల్గొనలేకపోయాడు. ఇది రాజస్థాన్ రాయల్స్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. మరోవైపు, లక్నో జట్టు తమ యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి అరంగేట్రం అవకాశమిస్తూ, అతను ఐపీఎల్ చరిత్రలో అతి పిన్న వయసులో ఆడిన ఆటగాడిగా కొత్త రికార్డు సృష్టించాడు. ఇది జట్టుకు కొత్త ఉత్సాహాన్ని అందించినప్పటికీ, వారి కీలక ఆటగాడు రిషబ్ పంత్ ఫామ్‌పై మాత్రం ప్రశ్నార్థకాలు మిగిలేలా చేశాయి. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసినా, చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓటమి పాలవ్వడంతో పంత్ తన పూర్వ వైభవాన్ని ప్రదర్శించలేకపోయాడు. ఇదే సమయంలో, రాజస్థాన్ జట్టు శిబిరంలో సరైన కాంబినేషన్‌ను నిర్ణయించడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆటగాళ్ల ఎంపిక విషయంలో స్పష్టత లేకపోవడం, కెప్టెన్ లేకపోవడం, టోర్నమెంట్ మధ్యలో కీలక ఆటగాడు గాయం కావడం వంటి అంశాలు జట్టులో అస్థిరతకు దారి తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో, రాజస్థాన్ రాయల్స్ జట్టు గులాబీ జెర్సీలో తలపడుతున్నప్పటికీ, వారి ఆటతీరు మరింత మెరుగుపరచాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 20-04-25 (4).pmd 8 4/20/2025, 12:17 AM